## వీధిలో అపారిశుద్ధ్యం



సమస్య : గ్రామంలోని ప్రధాన వీధిలో అపారిశుద్ధ్యం నెలకొంది. స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**పంపినవారు : అప్పలనాయుడు**

పరిష్కారం : గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టం దుకు చర్యలు చేపడతాం.

**రామకృష్ణనాయుడు, సర్పంచి, జావాం, సంతకవిటి గ్రామీణం**


## మురుగు నిల్వ ఉంటోంది

సమస్య : గ్రామంలో మురుగు నీరు నిల్వలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువగా ఉంది. అధికారులు చర్యలు తీసుకో వాలి. **- పంపినవారు: రాము, సిరిపురం**


పరిష్కారం: గ్రామంలో మురుగు కాలువలు నిర్మాణం చేపట్టాలని అధికారులకు తెలియజేశాం. పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

**అరుణకుమారి, సర్పంచి, సిరిపురం, సంతకవిటి గ్రామీణం**






వంగర, సంతకవిటి గ్రామీణం, న్యూస్‌టుడే



## కుళాయి చుట్టూ అపరిశుభ్రత

సమస్య : పనసలవలసలో కొత్తగా ఏర్పాటు చేసిన కుళాయి వద్ద అపరిశుభ్రత నెలకుంటోంది. అక్కడే చెత్త పోస్తున్నారు. కనీసం కంచె కూడా ఏర్పాటు చేయలేదు.

**- వెంకునాయుడు. గ్రామస్థుడు**

పరిష్కారం : గ్రామంలో అంతర్గత కుళాయిలు వేసే వరకు దీన్ని తాత్కాలికంగా వేశాం. పెంటలు తొల గిస్తాం. పంచాయతీ నిధులతో కంచె నిర్మించేలా చూస్తాం. **- శ్రీచరణ్,జేఈ, రేగిడి**



నాడు మరమ్మతులకు గురైన బోరు

## నీరు వస్తోంది

స్పందనకు వందనం

సంతకవిటి గ్రామీణం,న్యూస్‌టుడే: సంతకవిటి మండలం సురవరం గ్రామంలో బోరు మరమ్మతుకు గురైన సమస్యను ఈనెల 11న మరమ్మతులకు గురైన బోరు అనే కథనం ప్రచురితమైంది. దీనికి అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టారు. సంక్రాంతి పండగకు బోర్లు వినియోగంలోకి రావడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



నేడు బోరు వద్ద నీరు పడుతున్న మహిళలు

## తోటపల్లి పిల్లకాలువలు ఏవీ?

సమస్య:తోటపల్లి పిల్ల కాలువల నిర్మాణంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. ఏళ్లుగా కాలం గడిపేస్తున్నారే తప్ప ప్రక్రియ ముందుకు సాగడం లేదు. పిల్లకాలువల్లేక పోవడంతో ఆయకట్టుకు నీరు అందడం లేదు. తక్షణం పిల్ల కాలువల నిర్మాణం చేపట్టాలి. **- పంపినవారు: రామారావు**

పరిష్కారం:పిల్ల కాలువల నిర్మాణం యుద్ధ ప్రాతిపదకన చేపట్టేందుకు అన్ని చర్యలు చేపడుతున్నాం. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. ఇటీవలే తోటపల్లి ప్రాజెక్టు అంచనా బడ్జెట్‌ను రూ.950 కోట్లుకు పెంచుతూ సవరణ బడ్జెట్ ప్రభుత్వ ఆమోదానికి పంపాం. ఇందులో భూసేకరణకు సంబంధించిన నిధులు కూడా ఉన్నాయి. పూర్తిస్థాయిలో భూసేకరణ పూర్తయితే పిల్ల కాలువల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన జరుగుతాయి. ఈఏడాది

తోటపల్లి కాలువ



ఖరీఫ్ నాటికి వీటి నిర్మాణం పనులు పూర్తి చేయాలన్నది లక్ష్యం. ఈమేరకు మేము కృషి చేస్తున్నాం. ప్రభుత్వం ఇదే పట్టుదలతో ఉంది. **- రామచంద్రరావు, తోటపల్లి ఈఈ**

## రాజాంలో రహదారుల విస్తరణ చేపట్టాలి

సమస్య:రాజాంలో రహదారుల విస్తరణ చేపడతామని హడావుడి చేశారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద తొలగింపులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. ప్రైవేటు కట్టడాల జోలికి పోవడం లేదు. ఎప్పటిలోగా విస్తరణ పనులు పూర్తి చేస్తారో చెప్పాలి? సాక్షాత్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజాం రహదారులు తక్షణం విస్తరించాలని ఆదేశించినా.. ఇంత వరకు ఈదిశగా ఎందుకు చర్యలు చేపట్టడం లేదు? సమస్యలేమైనా ఉన్నాయా? ?

**- పంపినవారు రామినాయుడు**

పరిష్కారం:రాజాం రహదారులు విస్తరిస్తాం. బాధితుల ఖాతాలకు పరిహారం నిధులు జమ చేయాల్సి ఉంది. ఇప్పటికే అందరి వివరాలు, బ్యాంకు ఖాతాలు, ఆధార్, ఇతర ధ్రువీకరణ పత్రాలు తీసుకున్నాం. నిధులు

రాజాంలో ట్రాఫిక్ తిప్పలు



బ్యాంకు ఖాతాలకు జమ చేసిన తరువాత తదుపరి ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఆందోళన చెందాల్సిన పనిలేదు.

**- బొడ్డేపల్లి రాము, రాజాం నగరపంచాయతీ కమిషనర్**